నేడు సీఎం చంద్రబాబు పర్యటన

ఏర్పాట్లు పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్

విశాలాంధ్ర - కొమ్మాది: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నం విచ్చేయుచున్న సందర్భంగా జీవీఎంసీ చేపడుతున్న అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని, సీఎం పర్యటన ప్రాంతాల్లో పరిశుభ్రత చర్యలను చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి శుక్రవారం విశాఖపట్నంలో కాగ్నిజెంట్ క్యాంపస్‌కు భూమి పూజ, విశాఖపట్నం ఎకనామిక్ రీజన్ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి సమీక్ష ను నిర్వహించేందుకు నగరానికి వస్తున్నందున నగరంలోని రుషికొండ ప్రాంతంలోని హిల్ 2, 3, 4 లతోపాటు ఎ 1 గ్రాండ్ తదితర ప్రాంతాలలో చేపడుతున్న పారిశుద్ధ్యం, పరిశుభ్రత ఏర్పాటు, పచ్చదనం, సెంటర్ మీడియన్ సుందరీకరణ మొదలైన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ శుక్రవారం కాగ్నిజెంట్ క్యాంపస్‌కు శంకుస్థాపన చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖ నగరానికి వస్తున్నందున ఆయా ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసి వెనువెంటనే వ్యర్థాలను తొలగించి నగరాన్ని పరిశుభ్రపరచాలన్నారు. రోడ్డు మార్జిన్లలో భవన నిర్మాణ వ్యర్థాలు లేకుండా చూడాలని, ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయు ప్రాంతంలో పారిశుద్ధ్య నిర్వహణ పనులు వేగవంతం చేసి ఆయా ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎస్.వి.నరేష్ కుమార్‌ను ఆదేశించారు. ఈ పర్యటనలో సహాయ వైద్యాధికారి సహాయక వైద్యాధికారి డాక్టర్ ఎల్ రాజా రవికుమార్, ఏపీఐఐసీ ప్రతినిధులు ఇతర జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కైలాసగిరిపై ఎకో హైట్స్ కాటేజీలు నిర్మాణం

విశాలాంధ్ర - విశాఖ: వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో విశాఖపట్నంలోని కైలాసగిరిపై ఎకో హైట్స్ కాటేజీలు, 360 డిగ్రీల రివాల్వింగ్ ఫైన్- డైన్ రెస్టారెంట్, బే వ్యూ కేఫ్‌లను అభివృద్ధి చేయనున్నారు.

గత నెల 29న జరిగిన అథారిటీ సమావేశంలో కైలాసగిరిపై సంస్థకు చెందిన 1.99 ఎకరాల స్థలంలో సుమారు రూ.20 కోట్ల అంచనా వ్యయంతో 18 నెలల పూర్తి చేసే విధంగా %ఋఞా% పద్ధతిలో నిర్మించ తలపెట్టిన "ఎకో హైట్స్ కాటేజీలు, 360 డిగ్రీల రివాల్వింగ్ ఫైన్ డైన్ రెస్టారెంట్ మరియు బే వ్యూ కేఫ్" ప్రాజెక్ట్‌కు ఆమోదం తెలపడం ఈ ప్రాజెక్టులు నిర్మిస్తారు. ఈ ప్రాజెక్టుల కోసం ట్రెన్ జెట్ ఇన్ ట్రా సంస్థకు అంగీకార పత్రం జారీ చేశారు. ఈ ప్రాజెక్టు విశాఖపట్నం వాసులకు, పర్యాటకులకు ఒక ప్రధాన కొత్త ఆకర్షణగా మారనుందని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్. తేజ్ భరత్ తెలిపారు.

సింహాచలం వరకు 'ఈ బస్' సేవలు విస్తరణ

విశాలాంధ్ర - సింహాచలం: నగర పర్యాటక ప్రాంతాలను అనుసంధానం చేసే 'ఈ బస్' సేవలను తాజాగా సింహాచలం దేవస్థానం వరకు పొడిగించారు. గురువారం నుండి ఈ బస్సు సేవలు భక్తులకు, పర్యాటకులకు అందుబాటులోకి వచ్చాయి. ఈ బస్సులో ఒకే టికెట్‌పై 24 గంటల పాటు ప్రయాణించవచ్చు. బీచ్, కైలాసగిరి, రుషికొండ, జూ పార్క్ వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలను సందర్శించవచ్చు. టికెట్ ధరలు: పిల్లలకు: రూ. 100, పెద్దలకు: రూ. 250, ఈ పొడిగింపుతో సింహాచలం దేవస్థానం సందర్శించే భక్తులకు, నగర పర్యాటకులకు మరింత సౌలభ్యం కలగనుంది.

పశువైద్యశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గంటా

విశాలాంధ్ర - ఆనందపురం: మండల కేంద్రంలో పశువైద్యశాలను భీమిలి ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు గురువారం ప్రారంభించారు. ఇక్కడ ఉన్నటువంటి పురాతన భవనాన్ని పూర్తిగా తొలగించి నూతన భవనాన్ని ప్రారంభించుటకు కసరత్తు మొదలుపెట్టారు. అందుకు దివిస్ సంస్థ యజమాన్యం ముందుకొచ్చి 38 లక్షల 57 వేల రూపాయలతో అన్ని వసతులతో నూతన భవనాన్ని ప్రారంభించింది. మండల కేంద్రంలో చుట్టుపక్క గ్రామాలకు ఈ పశు వైద్యశాల రైతులకుఎంతగానో ఉపయోగపడుతుందని శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు తెలిపారు. అలాగే నూతన భవనాన్ని నిర్మించిన దివిస్ సంస్థ జీఎం వైఎస్ కోటేశ్వరరావును ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వి.జానకి, జిల్లా పశు గ్రామీణ అభివృద్ధి చైర్మన్ గాడు వెంకటప్పడు, భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురిమిన రామస్వామి నాయుడు, చిక్కాల విజయబాబు, లోడగల రాజేశ్వరి రమణ, బిఆర్‌బి నాయుడు, బమ్మిడి ఉమా, రౌతు వెంకట్రావు,లోడగల వెంకట్రావు, పిఎసిఎస్ చైర్మన్లు గండ్రెడ్డి సోంబాబు, పాండ్రంకి అప్పలరాజు, రౌతు నాగరాజు, దివిస్ జనరల్ మేనేజర్ వై.యస్.కోటేశ్వరరావు, డిప్యూటీ జనరల్ మేనేజర్ పి.జగదీష్, సిఎస్ఆర్ మేనేజర్ సురేష్, జె.డి.శంకర్రావు, డిడి చంద్రశేఖర్, పశువైద్యాధికారులు సంతోష్, అశ్విని, శాంతి కుమార్, నాయకులు బంటుపల్లి శ్రీనివాసరావు, బుజ్జీ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర - భీమిలి: స్థానిక చిట్టివలస జిల్లా పరిషత్ పాఠశాలలో పది విద్యార్థులకు ప్రధాన ఉపాధ్యాయిని శివ జ్యోతి కృషితో స్టడీ మెటీరియల్ గురువారం పంపిణీ జరిగింది. ప్రవాస భారతీయుడు ఉప్పుటూరి రామ చౌదరి ముందుకు వచ్చి విద్యార్థులకు సహాయం అందించారు. విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. శివ జ్యోతి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

బాల్యవివాహ నిరోధక చట్టంపై అవగాహన

విశాలాంధ్ర - భీమిలి: మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సాధికార అధికారిణి కె.వి.రామలక్ష్మి ఆదేశాల మేరకు బాల్యవివాహ ముక్తి భారత్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా భీమిలి మండలం కేజీబీవీ స్కూల్, గర్ల్ కాలేజీలో బాల్యవివాహ నిరోధక చట్టంపై అవగాహన కల్పించారు. సమగ్ర బాలల పరిరక్షణ పథకం, వన్ స్టాప్ సెంటర్ సర్వీసెస్, ఉమెన్స్ హెల్ప్ లైన్ నెంబర్ 181, చైల్డ్

హెల్ప్ లైన్ నెంబర్- 1098, డీవీసీ యాక్ట్, ప్రేమేరీటల్ కౌన్సిలింగ్, టెల్ మనసు, పోక్స్ యాక్ట్- 2012పై వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ ఎం.శ్రీదేవి, బి.నాగమణి, బి.మమత, సిహెచ్ మాలతి, కె.మంజల, పి.బాల భాస్కర్, డి.కనకమహాలక్ష్మి, కేజీబీవీ ప్రిన్సిపాల్ గంగభవాని పాల్గొన్నారు.

12న అంగన్వాడీల సమస్యలపై నిరసన ఏఐటీయూసీ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా అంగన్వాడిలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, గ్రాట్యుటి అమలు చేయాలని డిసెంబర్ 12న రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా జీవీఎంసీ కార్యాలయం గాంధీ విగ్రహం వద్ద జరుగు నిరసన కార్యక్రమం జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శులు పి.శ్యామల, ఎం.వెంకట లక్ష్మి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పేదగర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీవర్కర్లు అనేక సేవలు అందిస్తున్నారని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదని, రాష్ట్రంలో మిగిలిన 1810 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని సంక్షేమ పథకాలు అమలు చేసి సెంటర్ నిర్వహణకు ఫోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని యాప్‌లు కలిపి ఒక యాప్‌గా మార్చి వేతనంతో కూడిన మెడికల్ లీవ్‌లు ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీచేయాలని, లబ్దిదారులకు ఆయిల్, కందిపప్పు క్వాంటిటి మెనూ చార్జీలు పెంచి ఉచితంగా గ్యాస్ సరఫరా ప్రీ స్కూల్ బలోపేతం చేయాలన్నారు.

నేడు విశాఖకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డా.డోలా

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి శుక్రవారం విశాఖ రానున్నారు. రాత్రి 8 గం.లకు గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి బయలుదేరి రా. 9 గం.లకు విశాఖ ఎయిర్ పోర్ట్‌కు చేరుకుంటారు. ఎయిర్ పోర్ట్ నుంచి బయలుదేరి విశాఖలోని సర్క్యూట్ గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు. రాత్రికి మంత్రి అక్కడే బస చేస్తారు. విశాఖలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్‌తో కలసి పలు ఐటీ సంస్థలకు శంకుస్థాపన కార్యక్రమాల్లో మంత్రి డా.డోలా పాల్గొంటారు.

రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ సేవలు ప్రశంసనీయం

ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు

విశాలాంధ్ర - పెందుర్తి: రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ సేవలు ప్రశంస నీయమని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అన్నారు. పెందుర్తి మండలం రాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ సుమారు ఆరు లక్షల వ్యయంతో వంటగది స్టేషనరీ రూములను నిర్మించగా, గురువారం ఉదయం ఎమ్మెల్యే రమేష్ బాబు వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖ రోటరీ క్లబ్ జిల్లాలో అనేక సేవా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. భీమిలిలో ఓ గ్రామానికి పరిశుద్ధమైన సాగునీరు అందించడంతోపాటు కేజీహెచ్ ఆసుపత్రిలో రోగులకు అవసరమైన మందులను సరఫరా చేయడం ఆ సంస్థ సేవా భావాన్ని తెలియజేస్తుందన్నారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్, రోటరీ సుభాన్సు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల ద్వారా తమ సంస్థ సమాజానికి ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల క్రీడా పరికరాలను రోటరీ క్లబ్ సభ్యులు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ గొర్లె రామునాయుడు, స్థానిక నాయకులు గంగు నాయుడు, ఎంపీటీసీ హిమబిందు భూషణం, పెందుర్తి పిఎసిఎస్ చైర్మన్ అయితి సింహాచలం, మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ రెడ్డి నారాయణరావు, జనసేన మండల ప్రెసిడెంట్ కొరుపోలు రామనాయుడు, ఏఎంసి డైరెక్టర్ ఆర్.ఎస్. నాయుడు, గొర్లె అప్పారావు, ముమ్మన సతీష్, బయలుపూడి హరగోపాల్, నీటిపల్లి మహేష్, దాడి భోగలింగం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పోస్కో చట్టంపై గీతం ఎన్ఎస్ఎస్ అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - మధురవాడ: లైంగిక వేధింపుల నుంచి బాలలను సంరక్షించే ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్ (పోస్కో) చట్టంపై నగరంలోని పాఠశాలల విద్యార్థులకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్), గీతం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రుషికొండ సమీపంలోని వాడపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి న్యాయ కళాశాల డైరక్టర్ డాక్టర్ సి.హెచ్.లక్ష్మణరావు, ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జె.ప్రతిమ హాజరై పోస్కో చట్టం బాలలను లైంగింక వేదింపుల నుంచి ఎలా సంరక్షిస్తుందో వివరించారు. మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాను ఎలా గుర్తించాలో వివరించారు. గీతం న్యాయ సలహా కేంద్రం సభ్యులు బాలలకు పలు ఆత్మ రక్షణ విధానాలను తెలియజేశారు. అపరిచిత వ్యక్తుల నుంచే కాక బాగా పరిచయం ఉన్న వ్యక్తులు అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే తల్లిదండ్రుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా గీతం ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.వి.జి.రెడ్డి ఆధ్వర్యంలో వలంటీర్లు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్.లలిత, అధ్యాపకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీ కనకమాలక్ష్మి అమ్మవారికి మార్గశిర పూజలు

విశాలాంధ్ర - వన్‌టౌన్: మూడవ మార్గశిర గురువారం సందర్భంగా బురుజుపేటలో కొలువై ఉన్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, ఆలయ డిప్యూటీ కమీషనర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.శోభారాణి పాల్గొన్నారు. పూజల అనంతరం భక్తులు అమ్మవారి దర్శనం కోసం ఏర్పాట్లు చేశారు. నేటి అమ్మవారి పంచామృతాభిషేకంలో 19 మంది దంపతులు దాతలు పాల్గొన్నారు. ఈ మార్గశిర మాసోత్సవాల సమయంలో, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో వేలాది మంది భక్తులకు తాగునీటిని సరఫరా చేశారు. భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్లలో మజ్జిగ ప్యాకెట్లు, బిస్కెట్ ప్యాకెట్లను కూడా పంపిణీ చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అమ్మవారి దర్శనం త్వరగా చేసుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు.

వైభవంగా రెండవ విడత చందన దీక్షలు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం సింహాచలం నందు,బుధవారం స్వామివారి రెండవ విడత చందన దీక్ష వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులకు చందన మాలాధారణ చేశారు. దీక్షా స్వాములకు చందన దీక్షా మాలలను దేవస్థానం

ఈవో ఎన్.సుజాత ఆదేశాల మేరకు ఆలయ స్థానాచార్యుల పర్యవేక్షణలో ప్రధాన అర్చకులు శ్రీనివాసా చార్యులు, సీతారామాచార్యులు ఆధ్వర్యంలో పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి స్థానాచార్యులు డాక్టర్ టిపి.రాజగోపాల్, సహాయ కార్య నిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణ అధికారి కంచి మూర్తి సిబ్బందితో కలిసి స్వామి వారి సన్నిధి నుండి మాడ వీధులలో ఊరేగింపుగా ప్రదక్షిణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కృత్రిమ మేధను కెరీర్ ఎదుగుదలకు ఉపయోగించుకోవాలి

విశాలాంధ్ర - మధురవాడ: సాంకేతిక పరిజ్ఞానం ఎదైనా చివరికి కృత్రిమ మేధ (ఏఐ)కూడా మానవ మేధస్సుకు సరిరాదని అయితే ఛాట్‌జిపిటి వంటి కృత్రిమమేధ ఉపకరణాలను యువత గుడ్డిగా అనుసరించకుండా కెరీర్ ఎదుగుదలకు ఉపయోగించుకోవడం ఎలాగో నేర్చుకోవాలని అశోకా విశ్వవిద్యాలయం విద్యార్థి వ్యవహారాల విభాగం డీన్ డాక్టర్ ధీరజ్ సంఘీ సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఏ కోర్సు చదివినా అందులో మూల సూత్రాలపై అవగాహన, పట్టు సాధించినప్పుడే కృత్రిమ మేధ ఐనా, కాలిక్యులేటర్ ఐనా ఎలా ఉపయోగించుకోవాలో తెలుస్తుందన్నారు. గుడ్డిగా ఏ టెక్నాలజీ ని అనుసరించడం వల్ల లాభం ఉండదన్నారు. నవతరం కృత్రిమ మేధ, సైబర్ సెక్యూరిటి, డేటా సైన్స్ వంటి ఆధునిక శాస్త్రాలను లోతుగా అర్థం చేసుకుని నైపుణ్యాలు పెంచుకోవాలని ఆయన సూచించారు. గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ సవాళ్ళను ఎదుర్కొని లక్ష్యాలను చేరుకునే సమర్థత, క్రమశిక్షణ నేటి యువత అలవరచుకోవాలన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ అనంతరామకృష్ణ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం సరైన విధంగా అర్థం చేసుకున్నప్పుడే సమాజానికి ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వదేశీయంగా అభివృద్ధి చేయగల నేర్పు యువతకు అలవడుతుందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కంప్యూటర్ సైన్స్ విభాగం అధిపతి టి.ఉమాదేవి కంప్యూటర్ రంగంలో సరికొత్త ఒరవడి సృష్టించిన శాస్త్రవేత్త డాక్టర్ గ్రేస్ హెరాప్పర్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు, విజయనగరంలోని వివిధ కళాశాలలకు చెందిన 400 మంది విద్యార్థులు హజరయ్యారు. విద్యార్థుల సందేహాలను ముఖ్యఅతిథి నివృత్తి చేశారు.

రోడ్డు విస్తరణ వివరాలను సిద్ధం చేయాలి

జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ, జోన్- 8 పరిధిలో గల మాస్టర్ ప్లాన్ రోడ్డు విస్తరణలలో భాగంగా వేపగుంట నుండి పినగాడి రోడ్డుతోపాటు జుత్తాడ రోడ్డులను విస్తరించేందుకు ప్రతిపాదించిన రోడ్ల విస్తరణ వివరాలను త్వరితగతిన ప్రణాళికాయుతంగా సిద్ధం చేసి నివేదించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు, చీఫ్ సిటీ ప్లానర్ ను ఆదేశించారు. గురువారం ఆయన 8వ జోన్ లోని వేపగుంట నుండి పినగాడి, వేపగుంట నుండి జుత్తాడ వెళ్లే మార్గాలను జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు సత్యనారాయణ రాజు, ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్‌రావులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ వేపగుంట నుండి జుత్తాడ వెళ్లే ప్రతిపాదిత రోడ్డు సుమారు 6.15 కిలోమీటర్లు 80 అడుగుల రోడ్డు విస్తరణకు, వేపగుంట నుండి పినగాడి రోడ్డులో ప్రతిపాదిత రోడ్డు వేపగుంట నుండి 3.9 కిలోమీటర్లు మేర 20 అడుగుల రోడ్డు నుండి 60 అడుగుల రోడ్డు విస్తరణ చేపట్టేందుకు అవసరమయ్యే చర్యలు, ప్రణాళికలతో కార్యాచరణకు సిద్ధం చేసి నివేదికను సమర్పించాలని ఆదేశించారు. వేపగుంట నుండి పినగాడి వెళ్లే మార్గంలో సుమారు 3.9 కిలోమీటర్లు 60 అడుగులు రోడ్డు విస్తరణకు గాను 2.5 కిలోమీటర్లు ప్రస్తుతం రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉందని, మిగిలిన 1.4 కిలోమీటర్లు ఆర్డిఓ వారికి నివేదిక పంపించడం జరిగిందని, ఆ నివేదిక వచ్చిన వెంటనే పనులు ప్రారంభించాలని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు, ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు కె.శ్రీనివాసరావు, డిసిపి రామ్మోహన్, ఏసిపి రామలింగేశ్వర రెడ్డి, కార్యనిర్వాహక ఇంజనీర్ దిలీప్, టౌన్ సర్వేయర్లులు, వార్డ్ ప్లానింగ్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

muthoot HOUSING FINANCE

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

రిజిష్టర్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, సిఐఎన్ నం : యు65922కెఎల్2010పిఎల్‌సి025624 కార్పొరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరినీ క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728517, Email Id: authorised.officer@muthoot.com

అనుబంధం-4 [(నిబంధన 8(1)] స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు- 2002 యొక్క నిబంధన 3 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృతఅధికారిగా దిగువ సంతకందారు, ఈ కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజుల గడువు పూర్తయిన తర్వాత కూడా రుణగ్రహీత(లు) / హామీదారు(లు) బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పేర్కొన్న నిబంధనల యొక్క నిబంధన 8 తో చదివే చట్టం లోని సెక్షన్ 13 (4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, కింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నట్లు** రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది.

క్ర. సం.	ఎల్ఏఎన్/రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి పడిన మొత్తం (రూ.లలో) భవిష్యత్తు వడ్డీ వర్తించును	స్వాధీనత తేదీ
1.	లోన్ ఎకౌంట్‌నెం. MIHFLCONVIS 000005003504 1.ఉప్పాడ రమేష్ 2.ఉప్పాడ వేలంగిని మీనాక్షి 3. ఉప్పాడ అర్జునరావు (హామీదారు)	15-సెప్టెంబరు 2025	10-సెప్టెంబరు-2025 నాటికి రూ.14,02,995.33/-	11-డిసెంబరు -2025
హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు:ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, పెదగంట్యాడ ఎస్ఆర్ఓ పరిధిలు, జీవిఎంసీ పరిధిలు, విశాఖపట్నం, పెదగంట్యాడ మండలం, పెదగంట్యాడ గ్రామం, సర్వే నం.43/4ఏ1, పాత అసెస్‌మెంట్ నం. 620100/1088037105, కొత్త అసెస్‌మెంట్ నం.1086372788 డోర్ నం.22-97-11/1లో ఉన్న ఆర్‌సిసి పైకప్పు నివాసిత భవనంతో పాటు 131.65 చదరపు గజాల నుండి 74.20 చదరపు గజాలు లేదా 62.04 చదరపు మీటర్ల విస్తీర్ణపు భూమి కలిగియున్న ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: దాత యొక్క మిగిలిన ఇంటి భాగం, పడమర: దారి, ఉత్తరం: వాటర్ ట్యాంక్, దక్షిణం: రోడ్డు.				
2.	లోన్ ఎకౌంట్ నెం.MIHFLPROVIS 000005014932 1. వి. ధనరాజు అలియాస్ వాసుపల్లి ధనరాజు 2. వాసుపల్లి దేవి	12-సెప్టెంబరు 2025	10-సెప్టెంబరు-2025 నాటికి రూ.9,61,662.66/-	10-డిసెంబరు -2025
హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు:ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం ఎస్ఆర్ఓ పరిధిలు, భీమునిపట్నం మండలం, చిప్పాడ మధుర పెదనాగమయ్యపాలెం, గ్రామకంఠం, సర్వే నం.152/27, డోర్ నం.2-267, అసెస్‌మెంట్ నం.267, ఎలక్ట్రిక్ మీటర్ నం. 116616P022000075 వద్ద 483 ఎస్ఎఫ్‌టి నిర్మిత ప్రదేశంతో గల ఆర్‌సిసి పైకప్పు నివాసిత భవనంతో పాటు 114 చదరపు గజాల విస్తీర్ణపు భూమి కలిగియున్న ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: వాసుపల్లి నరసింహ ఖాళీ స్థలం, పడమర: వాసుపల్లి అప్పాయమ్మ ఖాళీ స్థలం, ఉత్తరం: దాత మరియు దానము తీసుకున్నవారికి చెందిన ఖాళీ స్థలం, దక్షిణం: పంచాయతీ సిసి రోడ్డు.				

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనా పైన వివరించినట్లుగా డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై భవిష్యత్తు వడ్డీకి గాను **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** చార్జికి లోబడి ఉండునని ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేదీ: 12-12-2025

సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

ఆదర్శ్‌లో ఎంఎస్ఎంఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్

విశాలాంధ్ర - పెందుర్తి: స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో ఎమ్మెస్ఎంఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ విజయవంతంగా జరిగిందని ప్రిన్సిపాల్ ఎస్.ఈ ఫ్లోరా ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదర్శ్ డిగ్రీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ టి.థియోఫిలస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ఇంటికొకరైనా ఎంటర్ పెన్యూర్ ఉండాలనే ఉద్దేశంతో ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ మొదలుపెట్టడం జరిగిందని తెలియజేశారు. ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ నోడల్ ఏజెన్సీగా ఉంటూ సెంట్రల్ ఇనిస్ట్యూట్స్ ఆఫ్ టూల్ డిజైన్డి ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీగా, వరల్డ్ బ్యాంక్ సహకారంతో ఈ ఎస్ డి పి ర్యాంప్ స్కీములో ఈ ప్రోగ్రాం జరుగుచున్నదని తెలిపారు. ఈ ప్రోగ్రాంలో రెండు బ్యాచ్ లను, సి ఐ టి డి, హైదరాబాద్, ప్రిన్సిపాల్ డైరెక్టర్ డాక్టర్ టి విజయ్ కృష్ణ కాంత్ ద్వారా మంజూరు చేసారని వెల్లడించారు.

విశాలాంధ్ర

పేజి 2

విశాఖపట్నం

శుక్రవారం 12, డిసెంబర్ 2025

పంచాయతీ రాజ్ వ్యవస్థ చాలా కీలకం

జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: పంచాయతీ రాజ్ వ్యవస్థలు దేశ జనాభాలో దాదాపు 70 శాతం ప్రజలకు కీలక వ్యవస్థలుగా సేవలు అందిస్తున్నాయని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ అధికారుల కోసం ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లీడర్‌షిప్ అండ్ మేనేజ్‌మెంట్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ రెండో బ్యాచ్ కార్యక్రమం విశాఖపట్నం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎం)లో నిర్వహించిన ముగింపు సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ వ్యవస్థలు దేశ జనాభాలో దాదాపు 70 శాతం ప్రజలకు సేవలందించే కీలక వ్యవస్థలు అని పేర్కొన్నారు. పంచాయతీ రాజ్ సంస్థల సామర్థ్యవృద్ధికి, బలోపేతానికి దోహదపడేలా శిక్షణా కార్యక్రమాన్ని అత్యంత సమర్థవంతంగా రూపుదిద్దినందుకు డైరెక్టర్లుగా వ్యవహరించిన ఐఐఎం విశాఖపట్నం ప్రొఫెసర్లు విజయ మరిశెట్టి, కొలుకులూరి కళ్యాణ్‌లను కమిషనర్ అభినందించారు. ఈ ప్రతిష్టాత్మక శిక్షణా పథకంలో భాగంగా 2026 మార్చి నాటికి మొత్తం 10 బ్యాచ్‌ల ద్వారా 500 గెజిటెడ్ అధికారులకు శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఐ ఐ ఎమ్ ప్రోగ్రాం డైరెక్టర్లు ప్రొఫెసర్లు విజయ మరిశెట్టి, కొలుకులూరి కళ్యాణ్‌లు కమిషనర్‌కు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కమిషనర్ కు ధన్యవాదాలు తెలుపుకుంటూ జ్ఞాపికను బహుకరించారు.

కూటమి ప్రభుత్వానికి జేఎల్‌ఎంల కృతజ్ఞతలు

విశాలాంధ్ర-సింహాచలం: గ్రేటర్ విశాఖ తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం ఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో డిస్ట్రిబ్యూషన్ సంస్థలలో గ్రేడ్-2 నుండి జూనియర్ లైన్మెన్ (జేఎల్ఎం)లుగా విలీనం ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో తెలుగునాడు విద్యుత్ సంఘం కార్యవర్గ సభ్యులు కిలారి సురేష్ రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈపీడీసీఎల్ సి ఎం డి ఇమ్మడి పృథ్వితేజ్ ఉత్తర్వుల తరువాత, గోపాలపట్నం టౌన్ సెక్షన్‌లో ప్రత్యేకంగా కేక్ కట్ చేయడం జరిగింది. జేఎల్ఎమ్ సోదరులు భారీగా పాల్గొని డిపార్ట్‌మెంట్‌లో విలీనం అవుతున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. జేఎల్ఎమ్‌ల విలీనీయం కోసం గత 5 ఏళ్లుగా జరుగుతున్న పోరాటంలో తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర నాయకత్వం కీలక పాత్ర పోషించిన విషయాన్ని ఈ సందర్భంగా కిలారి సురేష్ గుర్తుచేశారు. పలు మార్లు ప్రభుత్వం దృష్టికి అంశాన్ని తీసుకెళ్లడం, వివరమైన నివేదికలు సమర్పించడం, చర్చలు జరపడం వంటి నిరంతర కృషి ఈ నిర్ణయానికి దారితీసిందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం జేఎల్ఎమ్ గ్రేడ్-2 సమస్యను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించడంపై యూనియన్ ధన్యవాదాలు తెలిపింది. ప్రత్యేకంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చూపిన నిబద్ధత, వేగవంతమైన నిర్ణయాత్మకత ఈ విలీనీయంను సాధ్యంచేసారన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన మాటను

నిలబెట్టుకున్నారని ఆయన అభినందించారు. ఈ విలీనీయంతో జేఎల్ఎమ్ సోదరులకు ఉద్యోగ భద్రత, పే స్కేలు, సర్వీస్ నియమాలు, పదోన్నతి అవకాశాలు మరింత బలపడతాయని సంఘం నాయకత్వం అభిప్రాయపడింది. జేఎల్ఎమ్ సోదరులు ఇకపై మరింత సేవాభావంతో, బాధ్యతతో పని చేయాలని యూనియన్ సూచించింది. మన యూనియన్ భవిష్యత్తులో కూడా ఉద్యోగుల హక్కుల రక్షణకు కట్టుబడి పనిచేస్తుంది అని కిలారి సురేష్ పేర్కొన్నారు.

డ్వాక్రా బజార్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే పంచకర్లకు ఆహ్వానం

విశాలాంధ్ర - పెందుర్తి: ఈనెల 15 నుండి 26 వరకు నగరంలోని ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్‌లో జరుగు అఖిలభారత డ్వాక్రా బజార్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు వెలుగు అధికారులు ఆహ్వానం పలికారు. గురువారం సుజాతనగర్ పార్టీ కార్యాలయంలో నిర్వహించి ఈ మేరకు ఆహ్వాన పత్రికను వెలుగు ఏపీఎం శ్రీనుబాబు, డిపిఎం వైదేహి, వి పి యం పద్మావతి తదితరులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ డ్వాక్రా బజార్ లో గృహోపకరణాలు, చేనేత వస్త్రాలు, చేతి ఉత్పత్తులు, ఆహార ఉత్పత్తులు వంటి 225 స్టాల్స్ ద్వారా విక్రయాలు జరుగుతాయని తెలిపారు. మహిళలు తయారుచేసిన నాణ్యమైన వస్తువులు తక్కువ ధరకే డ్వాక్రా బజారులో అందుబాటులో ఉంటాయని ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వెలుగు అధికారులు కోరారు. అలాగే డ్వాక్రా మహిళల ఉత్పత్తులను కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా బీజేపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా డిపి రాజు

విశాలాంధ్ర - ఆనందపురం: బిజెపి పార్టీ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని గొట్టిపల్లి పంచాయతీకి చెందిన దిబిజెపిరెడ్డి రత్నం (డిపి రాజు) నియమితులయ్యారు. గురువారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో బీజేపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు ఎంఎన్ వరుసు రామరాజు ఆధ్వర్యంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పొట్నూరు వెంకట కృష్ణారావు విశాఖ జిల్లా కిసాన్ మోర్చా పదాధికారులకు నియామక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా డిపి రాజు నియమించారు. పార్టీలోకి అనతి కాలంలోనే వచ్చిన డిపి రాజు మండల ప్రధాన కార్యదర్శిగా చురుకైన పాత్రను వహించడంతో జిల్లా కిసాన్ మోర్చా కమిటీలో చోటు దక్కించుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. అలాగే సొంఠ్యాం నుండి కుందేలు కు చెందిన రెడ్డి గోవిందరావును కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులుగాను, ఎల్.వి.పాలెం పంచాయతీకి చెందిన డి.వి.ఎస్. భాస్కర్ వర్మను కిసాన్ మోర్చా కార్యదర్శిగా నియామించారు. జిల్లా కిసాన్ మోర్చా కమిటీలో తమకు కల్పించినందుకు జిల్లా అధ్యక్షులు ఎం ఎన్ పరశురామ రాజు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పొట్నూరు వెంకటకృష్ణారావుకు, మాజీ కిసాన్ మోర్చా అధ్యక్షులు ప్రసాదరావు పట్నాయక్‌లకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.



ఘనంగా బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్

విశాలాంధ్ర - విశాఖపట్నం: ప్రముఖ ఫ్యాషన్ సంగీత ప్రదర్శనల వేదిక అయినటువంటి బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ వైజాగ్ ఎడిషన్ వేగం పుంజుకుంది, మోటార్ క్రీడ మరియు ఫ్యాషన్ యొక్క ఉన్నతమైన స్థాయి ఒక్కచోట కూడలిగా మారింది. పరిమితిని అధిగమించిన, వైజాగ్ ఎడిషన్ మోటార్ క్రీడలచే ప్రేరేపించబడిన డిజైన్, అందమైన పెర్ఫార్మెన్స్ వేర్, ఉత్సాహవంతమైన ఫ్యాషన్ ప్రదర్శనను అన్వేషించింది. ఇవి 'ఫ్యాషన్ యొక్క తదుపరి ధోరణి'గా గుర్తించబడ్డాయి- వేగం మరియు ఖచ్చితత్వంతో ముందుకు దూసుకుపోయాయి. ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సహకారంతో, స్టైల్ మరియు పవర్ లు యొక్క అత్యంత వేగవంతమైన సర్క్యూట్ లోకి షోకేస్ రన్ వే ను ఊహించింది. ప్రముఖ డిజైనర్లు నమ్రత జోషిపుర మరియు అభిషేక్ పాట్నిలు అత్యంత ఉత్సాహవంతమైన మోటార్ కోర్ సౌందర్యాన్ని పునః వ్యాఖ్యానించారు, రేసింగ్ సంస్కృతిని స్టేట్మెంట్ ను పూర్తి చేశారు. బాలీవుడ్ స్టార్ హర్షవర్ధన్ సంధు రన్ వేని ఫినాలే షోస్టాపర్ గా అధివత్యంవహించారు, అందం మరియు షో యొక్క వేగాల మిత్రమాలను కలిగి ఉన్నారు, ర్యాప్ సెన్సేషన్ రఫ్తార్ షో ను సంచలనవైజాగ్ ఉత్సాహంతో జత కలిసిన ఆకట్టుకునే పెర్ఫార్మెన్స్ తో ఆ నైట్ ను పూర్తి చేసారు. వేదికను లీనమయ్యే మోటార్ స్పోర్ట్ రంగంగా మార్చిన ట్రీ ల్యాప్ రన్ వే అనుభవంతో షో ప్రారంభమైంది. ఇది పూర్తి పోటు ప్రధాన ఆకర్షణగా నిలిచిందని పెర్నోడ్ రికార్డ్ ఇండియా సీఎంఓ దేబాశ్రీ దాస్ గుప్తా అన్నారు. "ఫ్యాషన్ మరియు సాంస్కృతిక సంభాషణలను తీర్చిదిద్దడంలో బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ ఎల్లప్పుడూ ముందు స్థానంలో ఉంటుందన్నారు. టూర్ యొక్క వైజాగ్ ఎడిషన్ ఆ కలను అత్యంత ఉత్సాహవంతమైన మోటార్ క్రీడ మరియు అందమైన గొప్ప-ఫ్యాషన్ లను సమ్మేళనపరచడం ద్వారా మరింత ముందుకు తీసుకువెళ్లిందని చెప్పారు.

వెలుగు కార్యాలయంలో ఉల్లాస్ శిక్షణ

విశాలాంధ్ర - పెందుర్తి: పెందుర్తి మండల మహిళా సమాఖ్య సమావేశ మందిరంలో ఉల్లాస్ అభ్యర్థులకు శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఎంపీడీవో కే.వెంకటరావు ఈ కార్యక్రమాన్ని

ప్రారంభించి శిక్షకులకు పలు సలహాలు సూచనలు చేశారు. మండలంలో ఎనిమిది వందల మంది నిరక్షరాస్య మహిళలకు అక్షరాస్యులుగా తీర్చిదిద్దే బృహత్తర కార్యక్రమం కోసం ఉల్లాస్ పేరుతో శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పదిమంది నిరక్షరాస్య మహిళలకు ఒక్కో శిక్షకురాలు ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకటరావు, ఏపీఎం పద్మావతి, సీసీలు సత్యనారాయణ, లక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంకు శక్తినిస్తున్న అమెజాన్

విశాలాంధ్ర - విశాఖపట్నం: అమెజాన్ సంభవ్ సమ్మిట్ యొక్క ఆరవ ఎడిషన్‌లో కీస్టోన్ స్ట్రాటజీ విడుదల చేసిన ఆర్థిక ప్రభావ నివేదిక, 2010 నుండి భారతదేశంలో అమెజాన్ చేసిన యూ ఎస్ 35 బిలియన్ల సంచిత పెట్టుబడులు, ఉద్యోగులకు పరివర్తన, మౌలిక సదుపాయాల అభివృద్ధితో సహా, భారతదేశ ఆత్మనిర్భర్ దృష్టికి గణనీయంగా దోహదపడ్డాయని వెల్లడించింది. కీస్టోన్ వెల్లడించిన దాని ప్రకారం, ఈ పెట్టుబడులు అమెజాన్‌ను భారతదేశంలో అతిపెద్ద విదేశీ పెట్టుబడి దారుగా, ఈ-కామర్స్ ఎగుమతులకు అతిపెద్ద తోడ్పాటుదారునిగా మరియు దేశంలోని అగ్రశ్రేణి ఉద్యోగ సృష్టికర్తలలో ఒకటిగా నిలిపాయి. ఫుల్ఫిల్మెంట్ కేంద్రాలు, రవాణా నెట్‌వర్క్‌లు, డేటా సెంటర్లు, డిజిటల్ చెల్లింపుల వంటి భౌతిక సదుపాయాలు, సాంకేతిక అభివృద్ధితో సహా భౌతిక, డిజిటల్ మౌలిక సదుపాయాలను నిర్మించడానికి కంపెనీ పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టింది. కీస్టోన్ నివేదిక ప్రకారం, అమెజాన్ 12 మిలియన్లకు పైగా చిన్న వ్యాపారాలను డిజిటలైజ్ చేసి, యూ ఎస్ 20 బిలియన్ల సంచిత ఈ-కామర్స్ ఎగుమతులకు తోడ్పడింది, అదే సమయంలో 2024లో భారతదేశంలోని పరిశ్రమల్లో సుమారు 2.8 మిలియన్ల ప్రత్యక్ష, పరోక్ష, ప్రేరేపిత మరియు కాలానుగుణ ఉద్యోగాలకు మద్దతు ఇచ్చింది. అదే ఫోరమ్‌లో, అమెజాన్ భారతదేశం పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటించింది. 2030 నాటికి దేశంలోని తమ అన్ని వ్యాపారాలలో %వి35బిలియన్లకు పైగా పెట్టుబడి పెట్టాలని యోచిస్తున్నట్లు ప్రకటించింది, వ్యాపార విస్తరణతో పాటు మూడు వ్యూహాత్మక స్తంభాలు: ఏఐ -ఆధారిత డిజిటలైజేషన్, ఎగుమతి వృద్ధి మరియు ఉద్యోగ సృష్టిపై దృష్టి సారించిందని అమెజాన్ ఎమర్జింగ్ మార్కెట్స్ సీనియర్ వీపీ అమిత్ అగర్వాల్ తెలిపారు.

విశాఖలో 88.35 కి.మీ. రహదారుల అభివృద్ధి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: యున్యుటీ మోడల్ రోడ్ల అభివృద్ధికి రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణ అభివృద్ధి శాఖ ఉత్తర్వులను జారీ చేసిందని, ఆ దిశగా కార్యాచరణను వెంటనే ప్రారంభించడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. గురువారం ఆయన అన్యూటీ మోడల్ రోడ్ల అభివృద్ధి కార్యాచరణలో భాగంగా రెండవ జోన్ పరిధిలో కార్ షెడ్ నుండి పీఎం పాలెం రోడ్డును జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ పి వి సత్యనారాయణ రాజు చీఫ్ సిటీ ప్లానర్ ఏ.ప్రభాకర్ రావు, జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, ఇతర ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విశాఖపట్నంలో 88.35 కి.మీ. నగర రహదారుల అభివృద్ధికి రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ ఆమోద ఉత్తర్వులను బుధవారం జారీ చేశారన్నారు. ఈ ప్రాజెక్టు హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద, మొత్తం 306.95 కోట్ల వ్యయంతో, పూర్తిగా అంతర్గత ఆదాయ వనరుల ద్వారా అమలు చేయబడనుందని, ఈ ప్రాజెక్టులో ప్రభుత్వ గ్రాంట్ అవసరం ఉండదని కమిషనర్ తెలిపారు. 88.35 కి.మీ. రహదారుల అభివృద్ధి పనులను మోడల్‌లో అమలు ప్రాజెక్టుకు ట్రాన్సాక్షన్ అడ్వైజర్ స్వతంత్ర ఇంజనీర్ కన్సల్టెంట్‌గా నియమించ చేదానికి అనుమతించిందని, ప్రాజెక్ట్ చెల్లింపుల కోసం ఆస్తిపన్ను ఆదాయాన్ని ప్రత్యేక ఎస్క్రో ఖాతాకు మళ్లించడం. ప్రభుత్వ సూచనల మేరకు ప్రాజెక్టు సాధ్యత అధ్యయనం, నాణ్యత పరిరక్షణ, రిస్క్ షేరింగ్, ప్రాజెక్టు మానిటరింగ్ వంటి అన్ని అంశాలను కచ్చితంగా అనుసరించి, నగర రహదారి మౌలిక వసతులను ఆధునిక ప్రమాణాలకు తీసుకెళ్లే దిశగా జీవీఎంసీ వేగంగా చర్యలు ప్రారంభిస్తుం దన్నారు. విశాఖపట్నం ప్రజలకు ఉన్నత ప్రమాణాల రహదారి సదుపాయాలు అందించడమే జీవీఎంసీ లక్ష్యమని కమిషనర్ పేర్కొన్నారు. ఈ రోడ్ల అభివృద్ధి కార్యాచరణలో భాగంగా జీవీఎంసీ రెండవ జోన్ పరిధిలో యాన్యుటీ మోడల్ రోడ్డు అభివృద్ధికి కార్ షెడ్ జంక్షన్ నుండి పీఎం పాలెం రోడ్డును పరిశీలించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీర్ శాంతిరాజ్, డిసిపి హరిదాస్, ఏసిపి శాస్త్రి, ఏపీ యుఐఎంఎల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వెలంపేట మురికివాడను సందర్శించిన జీవీఎంసీ కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: వెలంపేట మురికివాడలో ప్రజలకు శాశ్వత నివాసం తో పాటు మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు పిపిపి మోడల్‌లో మురికివాడ ప్రాంతాల్లో బహుళ అంతస్తులు నిర్మించి నివాసితులకు అందించేందుకు ప్రణాళికను చేపడతామని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. గురువారం ఆయన 4వ జోన్ 35వ వార్డు వెలంపేట మురికివాడను జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పివిని సత్యనారాయణ రాజు, ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఏ.ప్రభాకర్ రావు, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెలంపేటలోని మురికివాడలో నివసిస్తున్న ప్రజలతో మాట్లాడుతూ ఎప్పటినుంచి నివాసం ఉంటున్నారని, ఏ ఏ ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చి ఏఏ పనులు చేస్తున్నారని ఆరా తీశారు. అలాగే వారి నివాసం ఉంటున్న ఇళ్లను పరిశీలించి, వారి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, డోర్ నెంబర్ మొదలైనవి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ వెలంపేట మురికివాడలో దాదాపు 170

కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, అందరికీ ఇల్లు నిర్మించేందుకు కోట్లాది రూపాయలు ఖర్చవుతుందని, అందుకు పిపిపి మోడల్ లో బహుళ అంతస్తులు నిర్మించి అందించేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామన్నారు. ఈ పర్యటనలో డీసీపీ హరిదాస్, ఏసీపీ ఝాన్సీ లక్ష్మి ఏపిడి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

కట్టమంచి దార్శనికతతో

ఏయూ బహుముఖ ప్రగతి

విశాలాంధ్ర - విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యావ్యవస్థలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సుస్థిరపరచుకున్న ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది వేడుకలు జరుపుకోవడం ముదావహమని, ఇటువంటి మల్టిడిసిప్లినరీ యూనివర్సిటీ ఏర్పాటుకు 1926లో శతాబ్దం క్రితం స్థాపించి, అభివృద్ధి చేసిన కట్టమంచి రామలింగారెడ్డి కృషి నిరుపమానమని ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వ్యవస్థాపక ఉపకులపతి సర్ కట్టమంచి రామలింగారెడ్డి జయంతి వేడుకలను నేడు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ ప్రధాన పరిపాలన భవనం వద్ద ఉన్న కట్టమంచి రామలింగారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం స్నాతకోత్సవ మందిరం మరియు టి.ఎల్.ఎన్ సభ హాల్ వద్దనున్న కట్టమంచి రామలింగారెడ్డి విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య జి.పి.రాజశేఖర్ మాట్లాడుతూ సర్ కట్టమంచి రామలింగారెడ్డి గారు ఆంధ్ర విశ్వ విద్యాలయం స్థాపనకు చేసిన కృషిని ఆయన అందించిన సేవలను కొనియాడారు. కట్టమంచి జీవితం శ్లాఘనీయమని అన్నారు. నేడు ఆంధ్ర విశ్వవిద్యాలయం వంద సంవత్సరాల వేడుకలు జరుపుకుంటుంది అంటే అది కట్టమంచి రామలింగారెడ్డి దార్శనికతకు నిదర్శనమని, ఆయన కలలు ఆశయసాధనకు అనుగుణంగా విశ్వవిద్యాలయం ఖ్యాతిని మరింతగా పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని అన్నారు. కట్టమంచి రామలింగారెడ్డి దార్శనికతతోనే ఏయూ బహుముఖ ప్రగతి సాధ్యపడిందన్నారు. ఏయూను స్థాపించిన తొలినాళ్లలోనే జాతీయ స్థాయిలో గుర్తింపును తీసుకువచ్చారన్నారు. భవిష్యత్తులో ఏయూ మరింత ఖ్యాతిని సంపాదిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు మరియు ప్రిన్సిపాల్స్, డీన్లు, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

యాక్సిస్ గోల్డ్ సిల్వర్ పాసివ్ ఎఫ్ఓఎఫ్ ను విడుదల చేసిన యాక్సిస్ మ్యూచువల్ ఫండ్

విశాలాంధ్ర-విశాఖపట్నం: భారతదేశంలోని ప్రముఖ ఆస్తి నిర్వహణ కంపెనీలలో ఒకటైన యాక్సిస్ మ్యూచువల్ ఫండ్, నేడు యాక్సిస్ గోల్డ్ %ం% సిల్వర్ పాసివ్ ఫండ్ ఆఫ్ ఫండ్ (ఎఫ్.ఓ.ఎఫ్) ను ప్రారంభించినట్లు ప్రకటించింది, ఇది బంగారం, వెండి ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటిఎఫ్ లు) యూనిట్లలో పెట్టుబడి పెట్టే ఓపెన్-ఎండ్ ఫండ్ ఆఫ్ ఫండ్ పథకం. కొత్త ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) డిసెంబర్ 10, 2025న సబ్స్క్రిప్షన్ కోసం తెరుచుకుంటుంది, డిసెంబర్ 22, 2025న ముగుస్తుంది. యాక్సిస్ గోల్డ్ సిల్వర్ పాసివ్ ఎఫ్.ఓ.ఎఫ్ పెట్టుబడిదారులకు ఒకే పెట్టుబడి వాహనం ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన విలువ కలిగిన బంగారం మరియు వెండి విలువ వృద్ధిలో పాల్గొనడానికి అనుకూలమైన మరియు పారదర్శక మార్గాన్ని అందిస్తుంది. ఈ పథకం ప్రధానంగా గోల్డ్ ఈటిఎఫ్ లు మరియు సిల్వర్ ఈటిఎఫ్ యూనిట్లలో పెట్టుబడి పెడుతుంది, రెండు విలువైన లోహాలకు సమతుల్య కేటాయింపును అందిస్తుంది. ఈ ఎన్.ఎఫ్.ఓ ఆవిష్కరణ సందర్భంగా యాక్సిస్ ఏఎంసి ఎండి సీఈఓ బి. గోప్‌కుమార్ మాట్లాడుతూ "చారిత్రాత్మకంగా చూస్తే, ద్రవ్యోల్బణం, కరెన్సీ అస్థిరతకు వ్యతిరేకంగా ప్రభావవంతమైన హెడ్జ్‌లుగా బంగారం, వెండి నిలిచాయి, అదే సమయంలో పోర్ట్‌ఫోలియోలకు వైవిధ్యీకరణ ప్రయోజనాలను కూడా అందిస్తున్నాయి. యాక్సిస్ గోల్డ్ %ం% సిల్వర్ పాసివ్ ఎఫ్.ఓ.ఎఫ్ తో, భౌతిక యాజమాన్యం యొక్క సంక్లిష్టతలు లేకుండా ఈ విలువైన లోహ ప్రయోజనాలను స్వీకరించేందుకు పెట్టుబడిదారులకు మేము సరళమైన, అతి తక్కువ ఖర్చుతో కూడిన మార్గాన్ని అందిస్తున్నాము" అని అన్నారు.

రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజన్‌గా విశాఖ

విశాలాంధ్ర - కొమ్మాది: లిరాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజన్ గా విశాఖలి లికాగ్నిజెంట్ శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించిన భీమిలి ఎమ్మెల్యే గంటా లివిమధురవాడ, డిసెంబర్ 11:బి లిటీ గమ్యస్థానమైన విశాఖ రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజన్ కానుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. కాపులుప్పాడలో ఏర్పాటు కానున్న కాగ్నిజెంట్ కంపెనీ శంకుస్థాపన ఏర్పాట్లను సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ తో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కలిసిన మీడియాతో మాట్లాడుతూ బెంగళూరు, హైదరాబాద్ లకు దీటుగా విశాఖను అంతర్జాతీయ ఐటీ హబ్ గా అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి లోకేష్ లు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు శుక్రవారం కాగ్నిజెంట్ భవన శంకుస్థాపన చేస్తారని.. సత్వా, టెక్ తమ్మిన, ఇమేజినేటివ్, ఫ్యూయెంట్ గ్రిడ్ కంపెనీలకు లోకేష్ భూమి పూజ చేస్తారని తెలిపారు. గత నెలలో రహేజా, వరల్డ్ ట్రేడ్ సెంటర్ తదితర 5 కంపెనీలకు లోకేష్ శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. హైదరాబాద్ కు మైక్రో సాఫ్ట్ గేమ్ చేంజర్ కాగా.. మార్చిలో భూమి పూజ చేయనున్న గూగుల్ డేటా సెంటర్ విశాఖకు ఐటీ గేమ్ చేంజర్ కానుందని పేర్కొన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు కావడం.. గూగుల్ సి.ఈ.ఓ. సుందర్ పిచ్చయ్ సొంత రాష్ట్రం తమిళనాడులో.. ఐటీ హెడ్ క్వార్టర్స్ గా భావించే కర్ణాటకలో.. రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోందన్నారు. రెండు రోజుల విశాఖ సమ్మిట్ లో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకు వచ్చామన్నారు. గత వైసీపీ హయంలో ఆంధ్రా నుంచి వెళ్లిపోయిన పారిశ్రామికవేత్తలు గుజరాత్, మహారాష్ట్ర, బెంగళూరు, తెలంగాణ తదితర రాష్ట్రాలకు తరలి వెళ్లారని.. చంద్రబాబు సమర్థవంతమైన నాయకత్వంతో తిరిగి విదేశీ పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి క్యూ కడుతున్నారన్నారు. ఉత్తరాంధ్ర, అమరావతి, రాయలసీమ ప్రాంతాలను సమతూకంతో అభివృద్ధి చేస్తున్నారన్నారు. ముగ్గురు సీనియర్ ఐ.ఎ.ఎస్.లను నియమించామని చెప్పారు. ఏ- 1 గ్రాండ్ లో సీఎం ఈ శుక్రవారం సమీక్షించే విశాఖ రీజియన్ ఎకనామిక్ జోన్ సమావేశ ఏర్పాట్లను కూడా గంటా శ్రీనివాసరావు పరిశీలించారు. కార్పొరేటర్లు లొడగల అప్పారావు, పి.వి. నరసింహం, జిల్లీకిస్ గాడు వెంకటప్పుడు, కూటమి నేతలు చిక్కాల విజయ్ బాబు, మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, గోరే గుర్నాథ్, బి.ఆర్.కె.రాజు, చెల్లిపల్లి నన్నారావు, బోయి రమాదేవి, దౌరబాబు తదితరులు పాల్గొన్నారు.